# అడల్ట్స్ ఓన్లీ కథ



# ముద్దు ముచ్చట

''ఓకె లాస్యా! ఉంటాను..బై!'' అంటూ వంశీ నవ్వుతూనే ఫోన్ పెట్టేశాడు గాని వెంటనే అతని మొహంలో విచారం అలుముకుంది. కాబోయే భార్యతో సరదాగా తీయగా మాట్లాడాలనుకుని ఫోన్ చేస్తే ''లాస్యా! ఎంత సేపు..అక్కడ షాప్ మూసేస్తారు'' అంటూ ఎవరోగాని ఒకళ్ళ తరువాత ఒకళ్ళు పాపం లాస్యని ఊదరగొట్టేశారు. ఇరవయి నిముషాలు కూడా సంభాషణ సాగకుండానే బై..అంటే బై చెప్పేసుకోవటం ఎంత విషాదం! వంశీకి కోపం వచ్చింది. ఎదురుగా ఉన్న న్యూస్ పేపరుని నాలుగు ముక్కలుగా చింపాడు.

ఏం చేయాలి? పెళ్ళికి ఇంకా మూడు వారాల సమయం ఉంది. లాస్య అక్కడ హైదరాబాదులో ఉంది. తనేమో ఇక్కడ బెంగుళూరులో.


టివి రిమోటు అందుకుని నొక్కాడు. అక్కడ ఎవరో గాఢంగా ప్రేమించుకుంటున్నారు అని చెప్పటం బహుశా డైరెక్టరు ఉద్దేశ్యం కాబోలు...ఆ యువజంట రకరకాలుగా ఒళ్ళు విరుచుకోవటం కొన్ని శరీర భాగాలని వికారంగా ఊపటం చేస్తున్నారు. ప్రేమ అంటే ఇదే అయితే నేను లాస్యా ప్రేమించుకోంగాక ప్రేమించుకోం అనుకున్నాడు వంశీ.

విసుగు పెరుగుతున్నదని గ్రహించి టివి ఆపాడు. రిమోటుని ఎదురుగా ఉన్న సోఫాలోకి గిరాటేశాడు.

ఆలోచించకుండా వెళ్ళి పిసి ఆన్ చేశాడు. ఏం చేయాలో పాలుపోక గూగుల్ లోకి ప్రవేశించాడు. మ్యారేజ్ అని టైప్ చేసి క్లిక్ చేశాడు. సెర్చ్ ఫలితాలలో కనబడ్డ కొటేషన్స్ పైన క్లిక్ చేశాడు. 'సిగరెట్ల లాగానే పెళ్ళి కూడా మగాడ్ని చెడగొడుతుంది కాని సిగరెట్లు చాలా చవుక' అన్న ఆస్కార్ వైల్డు కొటేషన్ చదివాక అతని మొహంలో చిరునవ్వు మెరిసింది.

'పెళ్ళి చేసుకునే ముందు ఆలోచించాల్సింది ఒకటే.. ఈమెతో నా వృద్ధాప్యాన్ని హాయిగా గడపగలను అన్న నమ్మకం కలిగితే చాలు' అన్న కొటేషన్ వంశీని ఆలోచనలలో పడేసింది.

పిసి ముందు నించి లేచి కిచెన్‌లోకి వెళ్ళాడు. కాఫీ కలుపుకుని తాగుతూ ఆలోచించాడు. ముసలి వయసులో లాస్య ఎలా ఉంటుంది? కళ్ళు మూసుకుని ఊహించటానికి ప్రయత్నించాడు. సమస్య ఏమిటంటే పెళ్ళి చూపుల తరువాత వంశీ లాస్యని చూడలేదు. ఎంగేజ్‌మెంట్ చేశారుకాని దానికి వంశీ వెళ్ళలేకపోయాడు. అతని బాస్ చివరి



శ్రీఉదయిని

**శృంగార కథల పోటీలో వెయ్యి రూపాయల బహుమతి అందుకున్న రచన**

నిముషంలో సెలవు క్యాన్సిల్ చేసి బోలెడు పని అప్పచెప్పాడు. దాంతో అతను ఎంగేజ్‌మెంట్‌కి హైదరాబాదు వెళ్ళలేకపోయాడు. బాస్ పైన మళ్ళీ ఇప్పుడు కోపం ముంచుకు వచ్చింది వంశీకి. హాల్ లోకి వెళ్ళి చిరిగిన పేపరు అందుకుని పరపరా ఇంకా చింపాడు. కాపీ పూర్తి అయింది కాని ఆ కొటేషన్‌లో చెప్పినట్లు నమ్మకం గాని అపనమ్మకం గాని కలగలేదు.

## నో గాడ్‌ఫాదర్స్

**సినిమా ఇండస్ట్రీకొచ్చే వారికి ఎవరో ఒకరు గాడ్‌ఫాదర్స్ ఉంటారు. వారసత్వం అనేది తారలకి ఓ వరంలా మారింది. అయితే తనకెవరూ గాడ్‌ఫాదర్స్ లేరని నా స్వయంప్రతిభపైనే నా భవిత ఆధారపడి ఉందని చెబుతోంది ప్రియాంకాచోప్రా. రోజురోజుకీ పోటీ పెరిగిపోతున్న ఈరంగంలో నిలదొక్కుకోవడం కొంచెం కష్టమే అంటోంది. కొన్నికొన్నిసార్లు మంచి దర్శకుడు తీసే చిత్రాల కోసం రాజీ పడక తప్పదంటోంది ప్రియాంకాచోప్రా.**

మ్యారేజ్ లాభం లేదు ఇంకా ఏమన్నా కొటేషన్స్ చూద్దాం అనుకున్నాడు. మెదడు నుంచి ఏ విధమయిన సంకేతాలు రాకపోవటంతో అతని వేళ్ళు కీ బోర్డ్‌పైన నిశ్చలంగా ఉండిపోయాయి. ఏం టైపు చేయాలి? బరువయిన గంభీరమయిన విషయాలు వద్దు. సరదాగా చిలిపిగా ఉండేవి అయితే బాగుంటుంది. అతని కుడిచేయి కె, ఐ అన్న అక్షరాలని, ఎడమ చేయి యస్‌ని రెండుసార్లు టైపు చేశాయి.

మానిటర్ పైన కనబడ్డ లిస్ట్‌లో కొంచెం పెద్దగా ఉన్న కొటేషన్ అతని దృష్టిని ఆకర్షించింది.

ప్రేయసి నుంచి మొదటి ముద్దుని దొంగిలించాలిట.. రెండో ముద్దుని అర్థించాలిట.. మూడోది డబాయించి తీసుకోవాలిట. ఆ తరువాతది ఆమె నుంచి అందుకుంటే ఆ మజానే వేరుట.

వంశీ హృదయం తీవ్రంగా మూల్గింది.

నా జీవితంలో పెద్ద విషాదం ఏమిటంటే లాస్య ప్రియురాలి అవతారం దాల్చకుండానే ఇల్లాలు అయిపోతున్నది అనుకున్నాడు చేదుగా.

పెళ్ళికి నాలుగు రోజుల ముందు నుంచి అతనికి సెలవు దొరికింది. ఆ నాలుగు రోజులలో అతనికి లాస్యకి కూడా ఊపిరి సలపని పనులు ఎన్నో ఉన్నాయి. అలాంటప్పుడు ప్రేయసి ప్రియులు లాగా హాయిగా కాలం గడపటానికి అవకాశం ఎక్కడ ఉంది. అంటే మొదటి ముద్దుని దొంగిలించటం అన్న అదృష్టం లేనేలేదన్నమాట! వంశీ నిట్టుర్చాడు. పెళ్ళి ఉంది మహానుభావా తిక్కేశ్వరా అని మొరపెట్టుకున్నా పెడచెవిని పెట్టి శనివారాలకి కూడా సరిపోయే పని ఇస్తున్న బాస్ పైన అతనికి ఇంకోసారి ఆగ్రహం కలిగింది. దొంగిలించలేను అనుకుంటూ కసిగా ఒకసారి పేపరు చింపాడు. అర్థించలేను. అనుకుంటూ ఇంకోసారి చింపాడు. డబాయించలేను అనుకుంటూ చింపబోతూ ఆగాడు. గోడకి ఉన్న కేలండర్ దగ్గరకి వెళ్ళి తారీఖులు చూస్తూ ఉండిపోయాడు. క్రమంగా అతని మొహం వికసించసాగింది.

మధ్యలో రెండు ఆదివారాలు ఉన్నాయి. శనివారం పనిచేసి అటునుంచి సరాసరి బస్సు ఎక్కి హైదరాబాదు వెడితే? అక్కడ ఏదో ప్లాన్ వేసి లాస్యని ఏదో విధంగా మాయ చేసి మొదటి ముద్దుని కాజేయవచ్చు. ఆమె చేతులు పట్టుకుని అర్థించి మోకాళ్ళ పైన కూర్చుని ప్రార్థించి చేతులు జోడించి ప్రాధేయపడి రెండోది సంపాదించవచ్చు. ఆమె భుజాలు గట్టిగా పట్టుకుని దగ్గరగా లాక్కుని డబాయించి మరీ మూడో ముద్దు పొందచ్చు. ఆ తరువాత.. ఊహలలో తేలిపోతున్న వంశీ ఉలిక్కిపడ్డాడు. రేపు శనివారం.. అంటే అర్జెంటుగా టికెట్టు సంపాదించాలన్నమాట.



బెంగుళూరు నుంచి హైదరాబాదుకి అదనంగా వోల్వో బస్సులు ఏర్పాటు చేశారని కావలసిన ప్రయాణీకులు ఫోన్ ద్వారా రిజర్వ్ చేసుకోవచ్చు అని ఓ ప్రకటన న్యూస్ పేపరులో చదివిన సంగతి గుర్తుకి వచ్చింది అతనికి. బాస్ పైన కోపంతో చిన్నవిగా చింపిన కాయితాలని జాగ్రత్తగా పేరిస్తే గాని ఆ ఫోన్ నెంబరు కనబడలేదు. ఫోన్ చేసి సీటు రిజర్వ్ చేసుకున్నాక యాహూ. అని గట్టిగా అరిచాడు వంశీ.

★ ★ ★

హైదరాబాదులో మొదటి ఇబ్బంది ఇంట్లో ఎదురయింది వంశీకి. కొన్ని గంటల సేపు మాత్రమే ఉండటానికయితే అతను ఎందుకు వచ్చినట్లు అని తల్లి అడిగింది. ఆఫీస్ పని మమ్మీ అని చెప్పాడు. హైటెక్ సిటీలో కదా మీ ఆఫీస్ ఉన్నది నేను అటే వెడుతున్నాను. నువ్వు వస్తావా అని తండ్రి అడిగితే వంశీ తడబడ్డాడు.

తేరుకుని ''డాడీ! నా కొలీగ్ కూడా వస్తాడు. ఇద్దరం కలిసి వెడతాం!'' అన్నాడు నోటికి వచ్చిన అబద్ధం చెబుతూ.

తండ్రి బయటికి వెళ్ళాడు. తల్లి కొడుకు కోసం రవ్వ దోశలు చేసే ప్రయత్నం మొదలుపెట్టింది. ఇదే అదనుగా వంశీ బెడ్రూమ్‌లో దూరి

తలుపు మూసుకుని సెల్ తీశాడు. రోమింగ్ ఛార్జెస్ అవుతాయని తెలిసినా అతను సెల్ నుండే లాస్యని కాల్ చేశాడు. తను బెంగుళూరులో ఉన్నట్లుగానే లాస్యకి బిల్డప్ ఇవ్వాలి.

''హాయ్ లాస్యా! గుడ్ మార్నింగ్..ఎలా ఉన్నావు? ఏం చేస్తున్నావు? ఎలా ఉన్నావు? పెళ్ళి పనులు ఎలా అవుతున్నాయి? నిన్నా మొన్నా షాపింగ్ అని గంటలు గంటలు తిరిగావు కదా ఏమేమి కొన్నావు? నువ్వు ఎంతయినా అదృష్టవంతురాలివి. పెళ్ళికి నెల రోజులు ముందే ఎంచక్కా జాబ్‌కి రిజైన్ చేసి హాయిగా ఉన్నావు. మా బాస్ తిక్కేశ్వర్ అయి నా ప్రాణాలు తీసేస్తున్నాడనుకో. హలో..హలో..ఆర్యూ దేర్? మాట్లాడవే?''

లాస్య నవ్వింది. ''ఎలా మాట్లాడాలి? మీరే గడగడా ఏదేదో చెప్పేస్తున్నారు. ఎన్నెన్నో అడిగేస్తున్నారు''

''అలాగా..ఓహో! సరే ఇక మాట్లాడటం నీ వంతు. ఇంతకీ ఈ రోజు ప్రోగ్రామేమిటే?''

''ఈ రోజు అక్షయ తృతీయ కదూ..బంగారం..జరీ చీరలు కొంటే మంచిదిట. అందుకని షాపింగ్‌కి వెడుతున్నాం''

బాస్ పైన వచ్చిన కోపం కంటే పదిరెట్లు కోపం వచ్చింది వంశీకి. 'ఇది చాలా టూ మచ్! పెళ్ళి అంటే మీ ఆడవాళ్ళ అభిప్రాయంలో చీరలు బంగారం కొనటం షాపింగ్ చేయటం అంతేనా? ఎప్పుడు చూసినా షాపింగ్..షాపింగ్..షాపింగ్ అంటావేమిటే?''

లాస్య నవ్వింది. ''మరి పెళ్ళి అంటే మీ మగవాళ్ళ దృష్టిలో ఏమిటో! షాపింగ్ ఉండదా?''

వంశీ బలంగా ఊపిరి పీల్చుకున్నాడు. ''ఇప్పటి నా దృష్టిలో పెళ్ళి అంటే ఎదురు చూపులు, విరహం, ఉత్కంఠ, ఎప్పుడెప్పుడా అన్న ఆతురత. ప్రతి నిముషం నీ ఊహలలోనే గడపటం, నీ వదనంలో ఇప్పుడు అందంగా చిందులు తొక్కుతున్న చిరునవ్వుని చూడలేకపోతున్నందుకు నన్ను నేనే తిట్టుకోవటం''

లాస్య నిజంగానే ఇంప్రెస్ అయింది. ''బాగా చెప్పారు. కానీ షాపింగ్ చేయక తప్పదు. సారీ..''

వంశీ నిట్టూర్చాడు. ''ఇంతకీ షాపింగ్ ఎక్కడ?''

''ముందుగా తనిష్కాకి వెడుతున్నాం. ఇంకో అరగంటలో అక్కడ ఉండాలి''

''అయితే ఓ పని చెయ్యి. అక్కడికి వెళ్ళాక అరగంట సేపు అదీ ఇదీ చూస్తున్నట్లు నటించు. ఆ తరువాత తల నెప్పి అనో, పర్సు మరిచిపోయాను అనో, బాత్‌రూమ్‌లో షవర్ కట్టేయటం మరిచిపోయాననో, కాలి నెప్పి అనో ఏదో అబద్ధం చెప్పి ఇంటికి వెళ్ళిపోతున్నాను అని డిక్లేర్ చెయ్యి. బయటికి రా..నేను అక్కడ ఆటోలో నీ కోసం ఎదురు చూస్తూ ఉంటాను''

వంశీ మాటలకి లాస్య అడ్డు తగిలింది. ''మహానుభావా! మేము బెంగుళూరు తనిష్కాకి వెళ్ళటం లేదు. హైదరాబాదులో పంజాగుట్టలో ఉన్న తనిష్కాకి వెడుతున్నాం''

''నేనూ అక్కడికే వస్తాను'' విజయవంతంగా ప్రకటించాడు వంశీ.

''అయితే మీరు బెంగుళూరులో లేరా?'' నమ్మలేనట్లు అడిగింది లాస్య.

''నిన్ను చూడాలనిపించింది. ఇక అక్కడ ఉండలేకపోయాను. మా బాస్ సెలవు ఇవ్వను అన్నాడు. జస్ట్ గంట క్రితం వచ్చాను. మళ్ళీ సాయంకాలం వెళ్ళిపోవాలి. నీకోసం అని వచ్చాను. ప్లీజ్! నాతో ఒక రెండు గంటలు గడపలేవా? ప్లీజ్ నీకు షాపింగే ముఖ్యమా? ప్లీజ్!'' దీనంగా అడిగాడు వంశీ.



లాస్య కరిగిపోయింది. ''సరే..'' అంది.

★ ★ ★

అన్నట్లుగానే లాస్య షాప్ లోంచి బయటికి వచ్చింది. ఆటోలోంచి చేయి ఊపాడు వంశీ.

ఆటో కదిలాక వంశీ అడిగాడు. ''ఇప్పుడు మనకి కావలసింది ఏకాంతం. ఎక్కడ దొరుకుతుంది''

''మా ఇంట్లో ఎవరూ లేరు. సాయంకాలం వరకూ ఎవరూ రారు. పైగా నా గురించి ఎవరయినా ఫోన్ చేస్తే నేను అక్కడ లేకపోతే ఎలా..అందుకని మా ఇంటికి వెడదాం..ఏమంటారు?'' లాస్య అంది.

''నేను ఆలోచిస్తున్నాను''

''దేని గురించి బాబూ..''

''ఇంట్లో అయితేనే బెటర్. కాజేయటం హాయిగా అయిపోతుంది అనుకుంటున్నాను'' వంశీ అన్నాడు.

''కాజేయటమా?'' లాస్య అదిరిపడింది. ''ఏం మాట్లాడు

## గిల్లికజ్జాలు

**యాడ్స్‌లో ఎంతగా ఐస్‌క్రీంలు గబ్రా తినేసినా మామూలుగా తినాలంటే చాలామందికి ఇబ్బందిగా ఉంటుంది. బిపాషాబసు-జాన్ అబ్రహాం విషయంలో అలాగే జరిగినట్టుంది. మొన్నామధ్య ఓ ఐస్‌క్రీం పార్లర్‌కి తన ప్రేయసిని తీసుకెళ్లిన జాన్‌కి చుక్కెదురైంది. ఎందుకంటే తనతో పాటూ ఆమె కూడా ఐస్‌క్రీం తింటుందని భావించిన జాన్ బిపాషా నాకు వద్దు అనడంతో షాక్ అయ్యాడట. ఆ తర్వాత వీరిద్దరూ గిల్లికజ్జాలాడుకుని బయటికి వచ్చేశారట.**

తున్నారు?''

వంశీ తేరుకున్నాడు. ''ఇంట్లో అయితే కాసేప యినా హాయిగా గడపచ్చు అంటున్నాను''

లాస్య నవ్వింది.

నవ్వు..నవ్వు..చూడు..మొదటి ముద్దు ఎలా కాజేస్తానో అనుకున్నాడు వంశీ. అలా అనుకుం టుంటే అతని పెదవుల పైన చిలిపి నవ్వు మెరి సింది.

ఆ నవ్వుని బాగా అర్థం చేసుకుంది లాస్య. ''ఆ నవ్వు ఎందుకు బాబూ?''

''నన్ను ఇబ్బంది పెడుతున్నావు లాస్యా! అది ఇలా బహిరంగంగా ఆటోలో చెప్పే విషయం కాదు. మీ ఇంట్లో చెబుతాను''

వంశీ వంక ఎర్రగా చూసింది లాస్య. ''ఏమిటి బాబూ! ఏమిటి సంగతి?...చూస్తుంటే ఏదో ప్లాన్ వేసు కుని వచ్చినట్లున్నావే?!''

''థాంక్స్'' అన్నాడు వంశీ సంతో షంగా.

''థాంక్సా..థాంక్స్ ఎందుకు?'' అయోమయంగా అడిగింది లాస్య.

''చనువుగా ఏకవచనంలో పిలిచినం దుకు. నువ్వే అంత చనువు తీసుకుంటే నేను ఎంత చనువు తీసుకోవాలి..నీ వెయిట్ ఎంత?''

''చనువు ఏమిటి? వెయిట్ ఏమిటి? ఏం మాట్లాడుతున్నావు?' ఇక నువ్వులో ఫిక్స్ అవటం బాగుంది అనుకుంది లాస్య.

''వెయిట్ చెప్పనా? నేనే కనుక్కుం టానులే..కంగారు పడకు. ఇక్కడ ఆటోలో కాదు. ఇంటికి వెళ్ళాక''

ఇంటికి వెళ్ళాక పాటించాల్సిన నియమ నిబంధ నల గురించి వివరించబోయి కుతూహలాన్ని చంపుకోలేక ''వెయిట్ ఏమిటి?..చనువు ఏమిటి?'' అడిగింది లాస్య.

వంశీ నవ్వాడు. ''నేను తెలుగు మీడియంలో చదివానులే. మాకు స్కూలులో కాలము దూరము లెక్కలలో ఎక్కువ బై తక్కువ అని చెప్పేవాళ్ళు. మాట వరసకి నలభయి ఎనిమిది కిలోల బరువున్న నువ్వే అంత చనువు తీసుకుంటే డెబ్బయి రెండు కిలోల బరువున్న నేను ఎంత చనువు తీసుకోవాలి అన్న లెక్క ఇచ్చారనుకో అప్పుడు ఎక్కువ బై తక్కువ అంటే డబ్బయి రెండు బై నలభయి ఎనిమిది వేస్తే నువ్వు తీసుకున్న చనువుకన్నా యాభయి శాతం ఎక్కువ చనువు తీసుకోవాలి అని జవాబు వస్తుంది''

లాస్య కిలకిలా నవ్వింది. ''నా వెయిట్ కరెక్ట్‌గా చెప్పావు కాబట్టే కనుక్కునే అవకాశాన్ని పోగొట్టుకున్నావు' కవ్విస్తున్నట్లు అంది. ''పైగా మా ఇంట్లోకి అడుగుపెట్టాలంటే నువ్వు కొన్ని రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ పాటించాలి''



''నాకు ఆ రూల్స్ ఏమిటో తెలుసు..రెగ్యులే షన్స్ గురించి ఇంకా బాగా తెలుసు''

''అయితే ఏమిటో చెప్పు''

''మొదటి రూల్..మూడు వారాలలో పెళ్ళి కాబోతున్న వారికి ఏ రూలూ వర్తించదు. రెండో రెగ్యులేషన్..వాళ్ళిద్దరి మధ్యా దూరాన్ని పెంచే అన్ని రూల్స్‌ని అన్ని రెగ్యులేషన్‌ని మన్మథుడు బాణాలతో కాల్చి మసి చేసేస్తాడు.''

లాస్య నవ్వు ఆపుకోలేకపోయింది.

ఆటో ఇంటి ముందు ఆగింది.

తలుపు తాళం తీసి ''వంశీ! క్విక్! త్వరగా లోప లికి రా'' అంది లాస్య. ఎదురు ఇంట్లో ఉండే ఆంటీ ఏ నిముషానయినా ఇటు చూస్తుందేమో అని ఆమె భయం.

ఆ సంగతి పసికట్టాడు వంశీ. ''నువ్వు రూల్స్ రెగ్యులేషన్స్ అన్నావు కదా..అవేమిటో చెప్పు. వాటికి ఒప్పుకుని అప్పుడు లోప లికి అడుగు పెడతాను''

''బాబూ! పెళ్ళికాబోతున్న వారికి ఏ రూలూ వర్తించదని నువ్వే చెప్పావు కదా..లోపలికి రా! ప్లీజ్ త్వరగా'' లాస్య బ్రతిమిలాడింది.

''అలా దారికి రా'' నవ్వుతూ అన్నాడు వంశీ.

అతను లోపలికి రాగానే తలుపు వేసి 'ఆంటీ చూడలేదు..బతికిపోయాను' అంది లాస్య గుండె పైన చేయి వేసు కుని.

''అతిథి సత్కారాలు లేవా?'' వంశీ అడిగాడు.

''ఏం కావాలి?''

మొదటిది కాజేయాలి కదా అందు కుని అది కావాలని అడగను అనుకు న్నాడు వంశీ. ''బాగా చల్లగా రెండు ఐస్ క్యూబ్స్ వేసి ఏదన్నా జ్యూస్ ప్లీజ్!''

రెండు నిముషాల తరువాత రెండు గ్లాసులు ఉన్న ట్రే పట్టుకు వచ్చింది. ట్రే అతని వేపు సాచింది.

వంశీ వద్దు అన్నట్లు తల అడ్డంగా ఊపాడు.

''అదేమిటి?''

''పెళ్ళి చూపులు అప్పుడు ఇలాగే ట్రేతో వచ్చావు కదా..ఓకే! ఇప్పుడు పెళ్ళి చూపులు అయిపో యాయి..ముహూర్తాలు కూడా పెట్టే శారు. ఇంకా ఆ ట్రే ఎందుకు? ప్లీజ్..ఆ ట్రే పక్కన పెట్టు..దట్స్

## కొత్త భాష్యం

సినీరంగంలోకి వచ్చిన తారలు కొన్నాళ్లకి గానీ నిలదొక్కుకోలేరు. మొదటి రెండు చిత్రాల తర్వాత వారికి అనుకోని అవకాశాలు వెదుక్కుంటూ వస్తాయి. అయితే వచ్చిన అవకాశాలన్నీ సద్వినియోగం అవుతాయో లేదో తెలియదు గానీ ప్రేక్షకుల మదిలో మాత్రం నిలిచిపోతారు. 'అస్త్రం' సినిమా హీరోయిన్ అనుష్క ఇప్పుడు హాట్ ఫేవరేట్ అయిపోయింది. ఎందుకంటే ఆమె ఎక్స్‌పోజింగ్‌కి సై అంటున్న సూచనలు ఈ చిత్రంలో ప్రస్ఫుటంగా కన్పించాయి. మున్ముందు అనుష్క నటించే చిత్రాలు ఎలా ఉంటాయో చూడాలి మరి.

గుడ్!.. ఇప్పుడు రెండు గ్లాసులు రెండు చేతులలో పట్టుకుని ఇటు రా!.. నాకు ఏది కావాలో తీసుకుంటానన్నమాట''

వంశీ ఏదో ఎత్తు వేశాడని లాస్యకి తోచింది. అయినా తప్పేదేముంది. కూర్చున్న అతనికి దగ్గరయి అందివ్వటానికి కాస్త ఒంగింది.

వంశీ అందుకోలేదు. ఇంకి పింకి పాంకి.. ఫాదర్ హాడ్ ఏ డాంకీ.. అంటూ వేలుని ఆ గ్లాసు వేపు ఈ గ్లాసు వేపూ కదపసాగాడు.

అతని వేలు గ్లాసుల వేపు చూపించటం లేదని నిముషం తరువాత గ్రహించిన లాస్య మొహం కొంచెం కోపంతో కొంచెం సిగ్గుతో ఎర్రబడింది. గ్లాసులు టీ పాయ్ మీద ఉంచి చున్నీ సవరించుకుంది. ''తీసుకోండి'' అంది ముక్తసరిగా.

''అంత అగౌరవంగా చెబితే నేను ఎందుకు తీసుకుంటాను?''

''అగౌరవం ఏమిటి? అండి అన్నాను కదా!'' అయోమయంగా అడిగింది లాస్య.

''ఇప్పటివరకు చనువుగా నువ్వు అని ఇప్పుడు అండి అన్నావంటే అది అగౌరవమే!''

''సరే బాబూ! తీసుకో'' అంది లాస్య.

''ఇదుగో మళ్ళీ అమర్యాద.. అక్కడెక్కడో ఉంచి తీసుకో అంటే ఎలా? చేతికి అందివ్వాలా వద్దా?''

మూతి తిప్పింది లాస్య.

''ఇబ్బంది లేకుండా నేనో సజెషన్ ఇవ్వనా? గ్లాసులు రెండు చేతులతో పట్టుకుని చేతులు బాగా దూరంగా సాచు.. అప్పుడు నేను ఇందాకటిలాగా చిలిపి వేషాలు వేసే ఆస్కారం ఉండదు. ఏమంటావు?'' వంశీ నిజాయితీపరుడిలాగా అన్నాడు.

ఇతన్ని నమ్మటానికి వీలు లేదు అని అప్పటికే లాస్యకి తెలిసింది. కొంచెం ఆలోచించి అతను చెప్పినట్లే చేసింది.

''గుడ్! ఇప్పుడు నాకు ఏం కావాలో ఎంచుకుంటాను అన్నమాట'' వంశీ సోఫాలోంచి లేచాడు. ఆమె వేపు రెండు అడుగులు వేశాడు.

ఏం చేయబోతున్నాడు ఇతను? లాస్య ఆలోచనలకి పదును పెట్టింది.

ఆమెకి ఎదురుగా నిలబడి లాస్య వంక చూసి నవ్వాడు వంశీ..''మొన్న నేను ఓ కొటేషన్ చదివాను''

''ఏం కొటేషన్?'' లాస్య ఇంకో అడుగు వెనక్కి వేసింది.

పర్‌ఫెక్ట్! వంశీ నవ్వుకున్నాడు. లాస్య గ్లాసులు కింద పెట్టటానికి అనువుగా అందుబాటులో ఏమీ లేవు!

వంశీ చురుకుగా వేసిన రెండు పెద్ద అడుగులతో ఇద్దరి మధ్యా ఉన్న దూరం అంగుళానికి తగ్గిపోయింది. లాస్య తేరుకునేలోగా అతని చేయి ఆమెని చుట్టేసి దగ్గరికి లాక్కుంది.

''ఏయ్! ఏమిటిది?'' అంది లాస్య.

''ఏం చెబుతున్నాను? కొటేషన్ గురించి కదూ..'' వంశీ అన్నాడు.

లాస్య నాజూగ్గా గింజుకుంది. జ్యూస్ చిందితే కొత్త కార్పెట్ పైన పడి మరకలు చేస్తుందని ఆమె భయం!

వంశీ వేళ్ళకొసలతో సుతారంగా లాస్య చుబుకాన్ని తాకాడు. వినూత్నమయిన గిలిగింతలకి గురి అయింది లాస్య. మెల్లగా ఆమె వదనాన్ని కాసింత పైకి లేపాడు. ఆమె ఊపిరి ఆగింది. దాన్ని భర్తీ చేస్తున్నట్లు అతని ఊపిరి వెచ్చగా ఆమెని తాకింది. తీయని పులకరింత ఆమె శరీరాన్ని స్వల్పంగా వణికించింది. పెదవులని మృదువుగా తాకి బుగ్గలని పలకరించి ఆ వేళ్ళు ఆమె జుట్టులోకి చొచ్చుకుని వెళ్ళి ఆమె తలని బలంగా పట్టుకున్నాయి.

చేతులలో ఉన్న గ్లాసుల వల్ల ఆమె అశక్తురాలయి కదలకుండా నిలబడిపోయింది.

ఇద్దరి పెదవుల మధ్యా ఉన్న దూరాన్ని శూన్యం చేశాడు వంశీ. లాస్య కళ్ళు మూతలు పడ్డాయి. కాలం ఆగినట్లయింది.

''ఆ కొటేషన్ ఏమిటంటే..'' చాలాసేపటి తరువాత వంశీ గొంతు వినబడి లాస్య కళ్ళు తెరిచింది. అతని వంక చూడలేక లజ్జతో ఆమె కనురెప్పలు వాలాయి. అతని ఛాతీ మీద వాలి సిగ్గుపడటం ఈజీ అని తోచింది ఆమెకి.

''ఆ కొటేషన్ ఏమిటంటే మొదటి ముద్దు కాజేయాలిట'' వంశీ ఆమె చేతిలోని గ్లాసులు అందుకుని టీపాయ్ మీద పెట్టాడు. కనబడని బంధనాలు తొలగినట్లు తోచింది లాస్యకి. ఎంత చిలిపివాడు! ఎంత తెలివిగా తన చేతులు కట్టేశాడు! పిడికిలితో అతని ఛాతిని సుతారంగా కొట్టింది.

''రెండో ముద్దుని బ్రతిమిలాడి తీసుకోవాలిట..'' పూర్తి కొటేషన్ చెప్పాడు.

రెండోదా? ఆ తరువాత కూడానా? లాస్య మొహం ఎర్రబడింది.


''ప్లీజ్ లాస్యా! ప్లీజ్..'' అతను ప్రాధేయపడసాగాడు.

లాస్య ఓ నిశ్చయానికి వచ్చింది. ''ఎందుకు ప్రాధేయపడుతున్నావు?''

''కొటేషన్ని ఫాలో అవుతున్నాను''

## స్మార్ట్ హీరో

**సినిమాల్లోకి వచ్చాక తిండి మీద కంట్రోల్ తప్పిపోతుంది. అసలే ఫాస్ట్‌ఫుడ్ రోజులిప్పుడు. మొన్నా మధ్య వరకూ ఇలాంటి కంట్రోలింగ్‌కి దూరంగా ఉన్న యువహీరో ఆఫ్తాబ్ స్మార్ట్‌నెస్ కోసం తంటాలు పడుతున్నాడు. 'కాసింత లావు తగ్గితే బావుంటానని, ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉంటానని నా ఫిట్‌నెస్ ఎక్స్‌పర్ట్ చెప్పాడు. అందుకే వెయిట్‌లాస్ కోసం ఎక్సర్‌సైజ్‌లు చేస్తున్నాను' అంటున్నాడు ఆఫ్తాబ్ శివదాసానీ.**



''మళ్ళీ ఎందుకు బ్రతిమిలాడటం? ఆల్రెడీ చాలాసార్లు ప్లీజ్ అన్నావుకదా!'' కొంటెగా అడిగింది.

వంశీకి నోట మాట రాలేదు.

''కదలవు మెదలవు ఏమయింది నీకు?'' గట్టిగా అడిగింది లాస్య. ''ఇది డబాయింపు అన్నమాట'' లాస్య నవ్వింది. ''బ్రతిమిలాడటం, డబాయింపు పూర్తి అయినా నీలో ఉలుకూ పలుకూ లేవు కాబట్టి ఆ ఛాన్స్ కూడా నేనే తీసుకుని నాలుగోది ఘాటుగా ఇస్తాను. సరేనా?''

ఆ కొటేషన్ చెప్పిన మహానుభావుడికి కృతజ్ఞతలు చెప్పుకుంటూ లాస్యకి తీయగా సరెండర్ అయ్యాడు వంశీ.

☆